క్లుప్తంగా

పీహెచ్‌సీ తనిఖీ

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో అందిస్తున్న సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నెలవారి రిపోర్టులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే సీజనల్ వ్యాధులను ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు.

'బండి'ని కలిసిన బీరప్ప



జనగామ: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియామకమైన ఎంపీ బండి సంజయ్‌ను జిల్లా ఉపాధ్యక్షుడు బేజాటి బీరప్ప శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. బండిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

నివాళి

లింగాలఘణపురం: తన వ్యక్తిగత డ్రైవర్‌గా పని చేసే మండలంలోని నేలపోగులకు చెందిన బీమగాని అనిల్ తండ్రి శ్రీనివాసు (60) శనివార బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందగా మంత్రి దయాకర్‌రావు గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అనిల్‌ను ఓదార్చారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.

పరామర్శ

లింగాలఘణపురం: మండలంలో ఇటీవల మృతిచెందిన కుటుంబాలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతిచెందిన మంద, కడకంచి కుమార్ కుటుంబాలను పరామర్శించారు. అదేవిధంగా విద్యుత్ ప్రమాదంతో కొన్నేళ్లుగా మంచానికే పరిమితమైన జాగిల్లపురం రమేష్‌ను పరామర్శించి ఆర్థికసాయం చేశారు. గుమ్మడవెల్లిలో ఇటీవల దూపటి శ్యామ్ ఇల్లు కూలిపోగా ఆర్థికసాయం అందజేశారు. శనిగచర్ల వెంకటమల్లయ్య చనిపోగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. వడిచర్ల బేతి సతీష్ ప్రమాదంలో గాయపడగా ఆర్థిక సాయం అందించారు. వడిచర్లలో జనిగల ఉప్పలమ్మ, కొనింటి యాదగిరి, వనపర్తిలో గండి అబ్బమ్మ, కానుగంటి ఎల్లమ్మ, దరిపల్లి రాంచంద్రయ్య ఇటీవల మృతిచెందడంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. నాయకులు లింగాల జగదీశ్‌చందర్‌రెడ్డి, లింగాజీ, మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, లింగాలఘణపురం సర్పంచ్ విజయ్‌మనోహర్, ఎంపీటీసీ బిక్షపతి, నాయకులు పాల్గొన్నారు.

పోచన్నపేటలో..

బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేటకు చెందిన గుర్రాల రవీందర్‌రెడ్డి భార్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శనివారం పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాలకిషన్‌గౌడ్, సిద్దారెడ్డి పలువురు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి

జఫర్‌గఢ్: ఆర్టీసీ అందజేస్తున్న సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆ సంస్థ అధికారి పి.నాగేశ్వర్ కోరారు. వరంగల్-1 డిపో ఆధ్వర్యంలో మండలంలోని హిమ్మత్‌నగర్‌లో ఆర్టీసీ అందజేస్తున్న సేవలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలయాలకు బస్సులను వినియోగించుకోవాలన్నారు. దివ్యాగులకు ఉచితంగా బస్సు పాసులు అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతు

చిల్పూరు: భారీ వర్షాలకు చిల్పూరు వాగు పొంగడంతో చిల్పూరు నుంచి చిల్పూరుగుట్టకు వెళ్లే రోడ్డులో వాగుపై ఉన్న కల్వర్టు కుంగిపోయింది. దీంతో గత మూడు రోజులుగా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు, ఎమ్మెల్యే పట్టించుకోక పోవడంతో వాహన చోదకుల ఇబ్బందులను గమనించిన సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ రూ. 20 వేల సొంత ఖర్చులతో కుంగిన కల్వర్టుపై మొరం పోయించి వాహనాలకు ఇబ్బందులు లేకుండా చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లోలెవల్ కల్వర్టు కాకుండా ఎత్తు పెంచి నాణ్యతతో పనులు చేయించాలని గుట్టవాసులు గొల్లపల్లి వాసు, నారగోని రాజు, పంతం రాజ్‌కుమార్, జిల్లా రాజు, ఆకుల సాంబరాజులు అధికారులను కోరారు.

ఐక్యంగా ముందుకు సాగాలి

కొడకండ్ల: జనాభా ప్రాతిపదికన రాజ్యాంగబద్ధమైన పదవులు సాధించుకొనేందుకు బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొమ్మగాని విక్రం గౌడ్ కోరారు. శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీలు వివిధ సంఘాలను ఏర్పాటు చేయడం తగ్గించుకొని రాజకీయ పార్టీల ద్వారా పోటీ చేసి రాజ్యాంగబద్ధమైన పదవులు దక్కించుకోవాలని, బీసీలను ఐక్యం చేసేందుకు త్వరలోనే కొడకండ్లలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహాసభను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. నాగరాజు, వెంకన్న పాల్గొన్నారు.

కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి





లింగాలఘణపురం: సమ్మెకు మద్దతు తెలుపుతున్న ఇందిర   కొడకండ్ల: మాట్లాడుతున్న సోమయ్య

లింగాలఘణపురం: పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మెకు శనివారం మద్దతు తెలిపి మాట్లాడారు. ఎంతో కష్టపడుతున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ తీరును విమర్శించారు. నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

చిల్పూరు: మండల కేంద్రంలో 24వ రోజు పంచాయతీ కార్మికుల సమ్మెలో మండల అధ్యక్షుడు జీడి ఆనందం, ప్రధాన కార్యదర్శి గుగులోత్ రతన్‌సింగ్ పాల్గొని మాట్లాడారు. సిబ్బంది సారయ్య, రాజేష్, హరిలాల్, శ్రీను, వెంకట్రాజం, సుమన్, రాజు, రేణుక, స్వర్ణ, రాధిక, రజని, బాబు, అరవింద్, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

జనగామ రూరల్: జీపీ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించేది లేదని సంఘం జిల్లా కన్వీనర్ పి.మల్లేషం అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద చేపడుతున్న సమ్మె కొనసాగుతోంది. రామగుండం రామనర్సింహులు, సంతప్, సుదర్శన్, శ్రీశైలంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

దున్నపోతుకు వినతి..

జఫర్‌గఢ్: తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు దున్నపోతుకు వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు ఠాకూర్ వివేక్‌సింగ్, యదనాల క్రాంతికుమార్, మధు, భిక్షపతి, రబ్బానీ, గోపాల్, ఎల్లయ్య, శ్రీను, కుమార్, ఎల్లమ్మ, సులోచన, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఆవుకు వినతి..

బచ్చన్నపేట: డిమాండ్లు నెరవేర్చాలని జీపీ కార్మికులు నిరవధిక సమ్మెను చేపట్టారు. శనివారం ఆవుకు తకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు బీఎస్పీ అండ

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామ పంచాయతీ కార్మికులకు బీఎస్పీ ఎల్లవేళలా అండగా ఉంటుందని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తాళ్లపెల్లి వెంకటస్వామి అన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జీపీ కార్మికులు స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమీపాన చేస్తున్న నిరవధిక సమ్మె కొనసాగుతోంది. బీఎస్పీ నాయకులు చక్రపాణి, రమేష్, రజిని, జీడి యాకూబ్, భిక్షపతి, కుమార్, అరుణ్‌కుమార్, విజయ్, మాదారపు విజయ్‌కుమార్, జీపీ కార్మికుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వం

కొడకండ్ల: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుంటే వారి సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకొకపోవడం సిగ్గుచేటని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న కార్మికులకు బీజేపీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్మికుల సేవలకు ప్రధాని నరేంద్ర మోదీ కాళ్లు కడిగి వారిని ప్రోత్సహిస్తుంటే గ్రామాల అభివృద్ధి, ప్రజా సేవలో ఎనలేని సేవలందిస్తున్న జీపీ కార్మికుల సంక్షేమాన్ని తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. బీజేపీ నాయకులు కోటేశ్వర్‌రావు, రంగు రాములు, సోమన్న, ఉపేందర్, శ్రీనివాస్, కన్నయ్య, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే సహించబోం

దేవరుప్పుల: తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి 24 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పరిష్కరించాల్సింది పోయి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నించడం తగదని, సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే సహించబోమని గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బస్వ రాంచందర్ అన్నారు. మండలకేంద్రంలో నిర్వహిస్తున్న సమ్మెలో ఆయన మాట్లాడుతూ 40 ఏళ్లుగా అతి తక్కువ వేతనాలతో గ్రామాల్లో సేవలందిస్తుంటే తమ సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కార్మికులతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో తాగునీటి సరఫరాను నిలుపేస్తామని అన్నారు. ఉపాధ్యక్షుడు గుడిశాల సోమయ్య, రమేష్, ఎల్లయ్య, లక్ష్మి, వెంకట్‌రెడ్డి, ఉప్పలయ్య, వెంకటరమణ, సోమరాజు, పరమేష్, రామచంద్రుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో నియోజకవర్గం అభివృద్ధి



రిజర్వాయర్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

లింగాలఘణపురం: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు ఉందని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. శనివారం మండలంలోని నవాబుపేట రిజర్వాయర్ మత్తడి పోస్తుండగా సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ నియోజకవర్గంలో లేని విధంగా స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎక్కువ రిజర్వాయర్లు ఉన్నాయని, సాగునీరు ఎక్కువగా అందించడం, విద్యారంగం, రోడ్లు తదితర అభివృద్ధిలో ముందు ఉందన్నారు. నియోజకవర్గ ప్రజల సేవ చేసే భాగ్యం కలుగడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఎంపీపీ జయశ్రీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాసు, సర్పంచ్ జయరాజేశ్వర్, ఎంపీటీసీ సిద్దు, రాజిరెడ్డి, నాయకులు ఉపేందర్‌రెడ్డి, నాగేందర్, భాగ్యలక్ష్మి, మహేందర్, శ్రీహరి, రాహుల్, విష్ణు పాల్గొన్నారు.

వైఎస్సార్‌తోనే ఘన్‌పూర్ రిజర్వాయర్



రిజర్వాయర్‌లో పూజ చేస్తున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే అప్పటి భారీ నీటిపారుదల శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆధ్వర్యంలో స్థానిక ఘన్‌పూర్ రిజర్వాయర్ ఏర్పాటు జరిగిందని కాంగ్రెస్ పార్టీ వరంగల్ వెస్ట్ నియోజకవర్గ ఎల్‌డీఎం ఇన్‌చార్జ్ కొలిపాక సతీష్ అన్నారు. ఘన్‌పూర్ రిజర్వాయర్ మత్తడి పోస్తుండగా సతీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు రిజర్వాయర్ మత్తడి వద్ద గంగమ్మతల్లికి శనివారం ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ శ్రీహరి తమ వల్లనే రిజర్వాయర్ ఏర్పడిందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని, మహానేత వైఎస్సార్ హయాంలోనే రిజర్వాయర్ ఏర్పాటు జరిగిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కోల శ్రీను, పోలెపల్లి సంపత్ రెడ్డి, మల్లేష్‌యాదవ్, రాము, పొన్న శేఖర్, కుంభం ఉపేందర్, జంపాల శ్రీనివాస్, సోమయ్య, రఘు, శ్రీనివాస్‌రెడ్డి, సమ్మయ్య, గట్టయ్య పాల్గొన్నారు.

ఊరూరా పీరీల పండుగ



పీరీల ఊరేగింపు

లింగాలఘణపురం/నర్మెట/జఫర్‌గఢ్/చిల్పూరు/దేవరుప్పుల/రఘునాథపల్లి/జనగామ రూరల్: గత వారం రోజులుగా గ్రామాల్లో సందడి చేసిన పీరీలను శనివారం యువకులు వీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువు, కుంటల్లో నిమజ్జనం చేశారు. అస్సైన్, హుస్సేన్ త్యాగానికి ప్రతీకగా గత పదిరోజులుగా సంతాపదినాలు, ఉపవాసదీక్షలు పాటించిన ముస్లింలు మజీద్‌లలో ప్రత్యేక ప్రార్థనలు, నమాజ్‌లు అన్నదానాలు నిర్వహించి బాదాతప్త హృదయాలతో మొహర్రం నిర్వహించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ సావిత్రిమల్లేశం, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

నేతలు ముంపు ప్రాంతాల్లో పర్యటించాలి



మాట్లాడుతున్న కృష్ణ

స్టేషన్‌ఘన్‌పూర్: వారం రోజులుగా భారీ వర్షాలతో రాష్ట్రం అతలాకుతలమవుతుంటే అధికార పార్టీ నేతలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ప్రజా సమస్యలపై పట్టింపు ఉంటే వరదముంపు ప్రాంతాల్లో పర్యటించాలని టీపీసీసీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో జరిగిన పంట, ఆస్తి నష్టాలను, దెబ్బ తిన్న రోడ్లను పరిశీలించేందుకు కృష్ణ శనివారం పర్యటించారు. అనంతరం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వాన, వరద బీభత్సంతో ప్రజలు నానా అవస్థలు పడుతుంటే అధికార బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు హాయిగా ఇంట్లో ఉంటున్నారని ఆరోపించారు. వరదముంపు ప్రాంతాల్లో పర్యటించి పంట నష్టాలపై అంచనా వేసి రైతులను ఆదుకోవాలన్నారు. బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బేతి జయపాల్‌రెడ్డి, ధర్మసాగర్ మండల మాజీ అధ్యక్షుడు తూటి నర్సింహారెడ్డి, నాయకులు కోల శ్రీనివాస్, కుంభం ఉపేందర్, అప్పటి సంపత్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



సీఎంకు పోస్టుకార్డులు పంపిస్తున్న నాయకులు

జనగామ: తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఇర్రి మల్లారెడ్డి అన్నారు. శనివారం జిల్లా ఐజేయూ శాఖ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్‌కు పోస్టు కార్డు ఉద్యమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం గత తొమ్మిది ఏళ్లుగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయించడంలో జాప్యం చేస్తుందన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు గృహలక్ష్మి పథకం అమలు చేయాలన్నారు. జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్‌కార్డుల ద్వారా కార్పొరేటు వైద్యశాలలో వాటిని అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురిగెల భిక్షపతి యాదవ్, జిల్లా కోశాధికారి ఓరుగంటి సంతోష్ కుమార్, టెంజు జిల్లా అధ్యక్షుడు కేమిడి ఉపేందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ హింగే మాధవ రావు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

జఫర్‌గఢ్: ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి అన్నారు. మండలంలోని కూనూర్‌లో ఇంకుడు గుంత నిర్మాణ పనులను ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవడంతో నీటి నిల్వలు పెరుగుతాయన్నారు. వీటి నిర్మాణం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంకుడు గుంతలు నిర్మించుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్‌తో పాటు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మత్తడి పోస్తున్న నవాబుపేట రిజర్వాయర్

లింగాలఘణపురం: మండలంలోని నవాబుపేట రిజర్వాయర్ పూర్తిగా నిండి శనివారం మత్తడి పోస్తుంది. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో చీటకోడూరు రిజర్వాయర్ గేట్లు ఎత్తడంతో వచ్చిన నీరంగా నవాబుపేటలో చేరి నిండిపోయింది. దీంతో మత్తడి పోస్తున్న రిజర్వాయర్ కట్టను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. వరుసగా రెండో ఏడాది మత్తడి పోయడంతో రైతులంతా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

విజయవంతం చేయండి

జనగామ రూరల్: మాదిగ జాగృతి సంఘం ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని జాగృతి సంఘం జిల్లా బాధ్యులు పి.రమేష్, పి.అంజయ్య పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ పసరమడ్ల క్రాస్ వద్ద ఉషోదయ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. బి.శేఖర్, చిరంజీవి, రాజు, పరుశురామ్, కమలాకర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బయ్యన్న వాగు ప్రవాహం

కొడకండ్ల: ఎడతెరిపి లేకుండా వర్షాలకు మండలంలోని చెరువు, కుంటలు నిండి మత్తళ్లు పోయగా మండలకేంద్రంలోని బయ్యన్న వాగు ప్రవాహం కొనసాగుతుంది. రెండు రోజులుగా వర్షం లేకపోవడంతో చెరువు, కుంటల మత్తళ్లు తగ్గాయి. కొడకండ్ల-నాంచారిమడూర్ మార్గంలో ఆర్టీసీ బస్సులు శనివారం కూడా నడువలేదు. పాలకుర్తి ప్రాంతం నుంచి వస్తున్న వరద నీరు ఏడునూతుల చెరువు నుంచి రిజర్వాయర్‌లోకి వస్తుండటంతో రిజర్వాయర్ మత్తడి కొనసాగుతుంది.

విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించండి

పాలకుర్తి: విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలని టీఎస్‌ఎన్‌పీడీసీఎల్ అధికారులు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఈ నెల చివరి రోజు వరకు బిల్లులు చెల్లించాలన్నారు. విద్యుత్ బిల్లులు ఫోన్ పే, గూగుల్ పే, ఏటీఎం, అమెజాన్ ద్వారా కూడా చెల్లించొచ్చని అధికారులు తెలిపారు.

మోటార్ అందజేత

చిల్పూరు: తాగునీటి సమస్య పరిష్కరించేందుకు మాజీ సర్పంచ్ భూక్య సుధాకర్ ముందుకొచ్చి రూ. 45 వేల విలువైన మోటార్‌ను శనివారం జీపీకి అందజేశారు. వంగాలపలి గ్రామానికి తాగునీరు అందించే నల్లాల బావికి ఉన్న మోటార్ కాలిపోగా గ్రామ పంచాయతీలో నిధులు లేక కొత్త మోటార్ కొనలేదు. దీంతో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న సుధాకర్ మోటార్ కొని బిగింపజేసి ప్రజలకు తాగునీరు అందజేశారు.

పెద్దలను గౌరవించాలి

బచ్చన్నపేట: సమాజంలో నేడు అంతరించిపోతున్న విలువలను కాపాడుకుంటూ పెద్దలను గౌరవించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీనియర్ సిటజన్లను శాలువాలతో సన్మానించారు. బక్ల శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, చక్రపాణి, నారాయణ, సుధాకర్‌రెడ్డి, జలేందర్ పాల్గొన్నారు.

తిరుపతికి తరలిన భజన మండలి సభ్యులు

బచ్చన్నపేట: మండలంలోని కట్కూర్ గ్రామానికి చెందిన రాధా కృష్ణ భజన మండలి సభ్యులు శనివారం తిరుపతికి తరలివెళ్లారు. తిరుపతిలో శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధానంలో పలు భక్తి గీతాలను, భజనలు చేయడానికి బృందం సభ్యులు తరలివెళ్లారు. నాలుగు రోజులు తిరుపతి దేవస్థానంలో ఉండనున్నట్టు వారు తెలిపారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి



చిల్పూరు: మండల కేంద్రంలోని ఎడ్ల నర్సయ్యకు చెందిన రూ. 50 వేల విలువైన పాడి గేదె విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. రోజు మాదిరిగానే నర్సయ్య సోమవారం పశువులను మేతకు వదిలాడు. సాయంత్రం అన్ని పశువులు ఇంటికి వచ్చినా గేదె రాకపోవడంతో ఉదయం వెతుకుతుండగా ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైరుకు తగిలి మృతి చెంది కనిపించింది. నర్సయ్యను ఆదుకోవాలని పాడి రైతుల సంఘం నాయకుడు నారగోని రాజు అధికారులను కోరాడు.

దుక్కిటెద్దు..

కొడకండ్ల: మండలంలోని రామేశ్వరం గ్రామానికి చెందిన అరుకల దుర్గయ్య రైతుకు చెందిన దుక్కిటెద్దు విద్యుదాఘాతంతో శనివారం మృతి చెందింది. వేల రూపాయల విలువ చేసే ఎద్దు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే విద్యుదాఘాతానికి గురై మృతి చెందిందని, తగిన పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

రైతులకు అవగాహన

పాలకుర్తి: మండలంలోని దర్దేపల్లిలో వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీరా పర్శరాం నాయక్ శనివారం పర్యటించారు. పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. పంటల్లో యాజమాన్య పద్ధతులపై వివరించారు.

నివాళి

పాలకుర్తి: మండలంలోని మల్లంపల్లిలో దివ్యాంగుడు జిలుకర శ్రీను బాబాయ్ జిలుకర కొండయ్య (60) మృతి చెందాడు. కాగా శనివారం కొండయ్య మృతదేహానికి పూలమాల వేసి దివ్యాంగుల సంఘం నాయకులు నివాళులర్పించి బాధిత కుటుంబీకులను పరామర్శించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, కవి, రచయిత జిలుకర వెంకన్న, ఎల్లయ్య, వెంకన్న, స్వామి ఉన్నారు.

నియామకం

చిల్పూరు: కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా లింగంపల్లికి చెందిన ఛాతెల్లి రజాక్‌ను నియమించినట్లు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాపోలు పృథ్వీ శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి పాటుపడుతానని అన్నారు.

బొల్లం దాసు మృతి పార్టీకి తీరని లోటు

జనగామ రూరల్: పట్టణంలోని ఏసిరెడ్డినగర్‌కు చెందిన బొల్లం దాసు మృతి సీపీఎంకు తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శనివారం ఆయన దాసు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చిన్నరామన్‌చర్లలో చోరీ

బచ్చన్నపేట: మండలంలోని చిన్నరామన్‌చర్లలో శుక్రవారం రాత్రి ఓ ఇంట్లో చోరీ జరిగింది. ఎస్సై కంకల సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుండి శ్రీనివాస్ తన తండ్రి మృతిచెందగా ఇల్లు విడిచి కిరాయి ఇంట్లో ఉంటున్నాడు. దొంగలు ఇంటి తాళం పగులగొట్టి అందులోని రూ.35 వేల నగదు అపహరించుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రఘునాథపల్లి: మండలంలోని అశ్వరావుపల్లిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై రఘుపతి శనివారం తెలిపారు. తాటికొండ నుంచి ట్రాక్టర్‌లో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇసుక తరలిస్తున్న తండ్రీకొడుకులు ఎడుమ అజయ్, ఎడుమ కొమురయ్యలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సీఐని కలిసిన నాయకులు

రఘునాథపల్లి: బాధ్యతలు చేపట్టిన సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డిని శనివారం రఘునాథపల్లి సర్కిల్ కార్యాలయంలో బీఆర్‌ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీఐని కలిసిన వారిలో పలు గ్రామాల సర్పంచ్‌ల సారంగపాణి, లింగారెడ్డి, రమేష్, సంపత్‌గౌడ్ ఉన్నారు.

గుంతలో దిగబడిన బెల్లం లారీ

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని బీడీ కాలనీ రోడ్డులో బెల్లం లోడు లారీ శనివారం గుంతలో దిగబడింది. గతవారం రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో బెల్లంను అక్రమంగా తీసుకెళ్తున్న లారీ పోలీస్‌స్టేషన్‌ను తప్పించాలని అక్రమ మార్గంలో రాగా ఆ దారిలో ఉన్న గుంతలో దిగబడింది. డ్రైవర్ నానా తంటాలు పడి పొక్లెయిన్ సాయంతో దిగబడిన లారీని తీశారు.

పంట పొలాల్లో ఇసుక మేటలు

బచ్చన్నపేట: భారీ వర్షాలకు మండలంలోని కాశీనగర్‌లోని రైతుల పంట పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. రైతులు కష్టపడి వరి పంటలను సేద్యం చేసుకోగా వరదల ఉధృతి, ఇసుక మేటలతో పంటకు నష్టం వాటిల్లింది. పోచన్నపేట వాగులో అధికారులు ఇష్టానుసారం చెక్ డ్యాంలను నిర్మించడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతులు కోరారు.

ఎంపీ కృషితో రైల్వేస్టేషన్ అభివృద్ధి



పనులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జనగామ: భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కృషితో జనగామ రైల్వేస్టేషన్ అభివృద్ధి చెందుతోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రమల్ల సుధాకర్ అన్నారు. శనివారం దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ ఇంజనీరింగ్ విభాగం సెక్షన్ సూపరింటెండెంట్ సత్యారావు రైల్వేస్టేషన్‌కు రాగా కాంగ్రెస్ నాయకులు ఆయనతో కలిసి సుందరీకరణ పనులను పరిశీలించారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ రైల్వేస్టేషన్ సుందరీకరణకు సంబంధించి 2020లో ఎంపీ రైల్వేశాఖ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు అందించారని, వచ్చే నెల 6న పనుల శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. ధర్మపురి శ్రీనివాస్, మేడ శ్రీనివాస్, చెంచారపు బుచ్చిరెడ్డి, చింతకింది మల్లేశం, సుల్తాన్ తదితరులు ఉన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



మాట్లాడుతున్న ఎస్సై సతీష్

బచ్చన్నపేట: శాంతి భద్రతలకు అందరూ సహకరించాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఎస్సై కంకల సతీష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో పలు పార్టీల నాయకులతో మాట్లాడుతూ అన్ని విషయాల్లో న్యాయం వైపు పనిచేయాలని అన్నారు. ఏ గ్రామంలో ఆపద వచ్చినా 100కు డయల్ చేస్తే ఘటనా స్థలం వద్దకు పోలీసులు చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

పేదల ఇంటి వెలుగు కేసీఆర్



చెక్కు అందజేస్తున్న కిరణ్ కుమార్

నర్మెట: పలు సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల ఇంటి వెలుగుగా నిలిచారని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని వెల్దండకు చెందిన కళ్యాణపు సత్యనారాయణ అనారోగ్యంతో చికిత్సపొందగా రూ.లక్ష సీఎంఆర్‌ఎఫ్ చెక్కును శనివారం సర్పంచ్ నర్రావెంకట రమణారెడ్డితో కలసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతీకుటుంబానికి కేసీఆర్ పథకాలు ఆసరాగా నిలిచాయని తెలిపారు. వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, నాయకులు రవిందర్ గౌడ్, గోవింద్ రెడ్డి, పుట్ట నర్సింహులు, సత్యనారాయణ, ఆంజనేయులు, మోహన్ రెడ్డి, ఉమాకర్, ఆగమల్లు, పరశురాములు, నాగపురి సత్తయ్య, కనకయ్య, ఉదయ్, వేణు, రాజు, అజయ్, హేమంత్, బాబు పాల్గొన్నారు.